అధ్వానంగా కేటీపీపీ ఆస్పత్రి

- మందులు లేవు.. వైద్యులు రారు
- వైద్యం అందక ఇబ్బంది పడుతున్న ఉద్యోగులు
- పట్టించుకోని జెన్‌కో యాజమాన్యం



కేటీపీపీ ప్రాజెక్టు ఆస్పత్రి

గణపురం : పేరు గొప్ప తీరు దిబ్బ అన్నట్టు ఉంది కేటీపీపీ ఆస్పత్రి పరిస్థితి. కనీసం ఫస్ట్ ఎయిడ్ చికిత్స కూడా చేయలేని అధ్వాన స్థితిలో ఉంది. మండలంలోని చెల్పూరు కాకతీయ థర్మల్ విద్యుత్ కేంద్రంలో మొదటి దశ 500 మెగా వాట్లు, రెండో దశ 600 మెగా వాట్ల ప్లాంట్లలో మొత్తం 1100 మెగా వాట్లలో విద్యుత్ ఉత్పత్తి జరుగుతుంది. ఈ రెండు ప్లాంట్లలో ఇంజనీర్లు, ఆర్టిజన్లు, కార్మికులు, సిబ్బంది కనీసం 6000 వేల మంది ఉంటారు. వీరంతా కేటీపీపీలోని కాలనీలోనే నివాసం ఉంటున్నారు. కేటీపీపీలో పని చేసే ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల కోసం మెరుగైన వైద్య సేవలు అందించేందుకు జెన్‌కో యాజమాన్యం కాలనీల్లో 2008 సంవత్సరంలో ప్రాజెక్టు ఆస్పత్రిని ఏర్పాటు చేశారు. ప్లాంట్‌లో ఏవైనా ప్రమాదాలు జరిగి ఉద్యోగులు గాయపడితే వైద్యం చేయించుకోవడానికి ఈ ఆస్పత్రికి వెళ్తారు. ప్రాజెక్టు ఆస్పత్రి ప్రారంభించిన కొత్తలో పలు రకాల చికిత్సలకు ప్రత్యేక వైద్యాధికారులతో పాటు సరిపడా సిబ్బంది ఉండడంతో పాటు ల్యాబ్, ఎక్స్‌రే తదితర సౌకర్యాలు సరిపడా మందులు అందుబాటులో ఉండేవి. కానీ ఇప్పుడు ఈ ప్రాజెక్టు ఆస్పత్రి పరిస్థితి చాల అధ్వాంగా మారింది. మందులు లేక వైద్యులు రాక కనీసం ప్రథమ చికిత్స చేయించుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు వైద్య చికిత్సలు చేయించుకోవాలన్నా చేసేదేమిలేక ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్తున్నారు. కోట్ల రూపాయలు వెచ్చించి ఉద్యోగులు, వారి కుటుంబాల సౌకర్యం కోసం నిర్మించిన ప్రాజెక్టు ఆస్పత్రి నిరుపయోగంగా మారుతోంది. ఇప్పటికైనా కేటీపీపీ సీఈ, జెన్‌కో ఉన్నతాధికారులు స్పందించి కేటీపీపీ ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలను అందించి, ఆస్పత్రిలో అన్ని సౌకర్యాలు కల్పించాలని ఉద్యోగులు కోరుతున్నారు.


మందులు లేకుండా ఉన్న ర్యాక్

నిజమైన పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్‌దే

- జిల్లా గ్రంథాలయ చైర్మన్ రవిచందర్


సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న చైర్మన్ రవిచందర్

ములుగు: ప్రజల ఆకాంక్షల మేరకు నిజమైన పాలన అందిస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోత్ రవిచందర్ అన్నారు. ఐటీడీఏలకు ప్రత్యేక నిధులు, ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపు, ఏటూర్‌నాగారానికి ఆర్టీసీ బస్ డిపో మంజూరు, మల్లంపల్లి మండలం ఏర్పాటు చేసినందుకు డీసీసీ అధ్యక్షుడు పైడాకుల అశోక్ ఆదేశాల మేరకు గురువారం జిల్లాకేంద్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి డాక్టర్ ధనసరి సీతక్క చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. బాణసంచా కాల్చి సంబురాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా రవిచందర్ మాట్లాడుతూ త్వరలో మంత్రి కృషితో ములుగు జిల్లా కేంద్రం మున్సిపాలిటీ కానుందని చెప్పారు. ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా మంత్రి నెరవేరుస్తూ వస్తుందని అన్నారు. గిట్టనివారు ఎన్ని విమర్శలు చేసిన ములుగును మంత్రి అభివృద్ధి పథంలో నడిపిస్తుందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల గిరిజనుల అభివృద్ధి కోసం సీఎం పాటు పడుతున్నారని అన్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, పట్టణ అధ్యక్షుడు చింతనిప్పుల భిక్షపతి, సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు మానుకోవాలి

- కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రఘు


సమావేశంలో మాట్లాడుతున్న రఘు

ఏటూరునాగారం: బీజేపీకి చెందిన నాయకుడు జాడి రామరాజు కాంగ్రెస్ పార్టీపై చేసే అసత్య ప్రచారాలను మానుకోవాలని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏటూరునాగారానికి బస్సు డిపో మంజూరు చేయాలని ధర్నా చేపట్టింది మండల కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. కష్టం ఒకరిదైతే, పేరు మాది అని చెప్పుకుంటున్నారు. మంత్రి సీతక్క కృషితోనే బస్ డిపో వచ్చిందన్నారు. రామరాజు మీ వైఖరి మార్చుకోవాలి, పార్టీపై ఇంకోసారి అసత్య ప్రచారాలు, అబద్దాలు సృష్టించినట్లయితే సహించలేదని హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గుడ్ల దేవేందర్, పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు సోదారి రామయ్య, మండల సోషల్ మీడియా కోర్డినేటర్ సోదారి హరీష్, గ్రామ కమిటీ అధ్యక్షులు కావిరి మొండయ్య, రాములు, వార్డు సభ్యులు నర్సింహులు,ప్రకాష్, మాజీ ఎంపీటీసీ రమేష్, నర్సయ్య, చెన్నేశ్వరరావు, పాల్గొన్నారు.

క్లుప్తంగా

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది



ఏటూరునాగారం: క్రీడలతో స్నేహభావం పెంపొందుతుందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చిటమట రఘు, ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య అన్నారు. ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల్లో భాగంగా గురువారం స్థానిక జెడ్పీహెచ్ఎస్ క్రీడామైదానంలో హ్యాండ్ బాల్ పోటీలను నిర్వహించారు. పోటీలకు ముఖ్య అతిథిగా వారు హాజరై మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి క్రీడలను చాలా ప్రోత్సహిస్తున్నార న్నారు. ప్రతి గ్రామంలో ఉన్న యువకులు క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. కార్యక్రమంలో కోచ్ పర్వతాల కుమారస్వామి, అడ్వకేట్ వైద్యుల వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, సాంబశివరావు, ముక్కెర భిక్షపతి, అక్తర్, రాంబాబు, అనిల్, రాజబాబు, తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు సామాజిక దురాచారం



వాజేడు: బాల్య వివాహాలు ఒక సామాజిక దురాచారమని బాలల పరిరక్షణ విభాగం మండల ఇన్‌చార్జ్ కె.సుమన్ అన్నారు. మండల పరిధిలోని పేరూరు ఆశ్రమ పాఠశాలలో గురువారం బాల్ వివాహ్ ముక్త్ భారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడుతూ బాల్య వివాహాలు అభివృద్ధికి నిరోధకాలుగా మారుతాయన్నారు. బాలబాలికలు తమ హక్కులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. ఉపాధ్యాయులు, విద్యార్థినులు న్నారు.

ట్యాంక్‌లకు క్లోరినేషన్



వెంకటాపురం(కె): మండల పరిధిలోని చర్పిపేటలో గురువారం ప్రజా పాలన విజయోత్సవ సంబురాల్లో భాగంగా మంచి నీటి ట్యాంక్‌లకు క్లోరినేషన్ చర్యలు చేపట్టారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బావులు, మంచి నీటి ట్యాంక్‌లను క్లీనింగ్ చేసి క్లోరినేషన్ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

స్టడీ మెటీరియల్ పంపిణీ



గోవిందరావుపేట: మండల సామాజిక కార్యకర్త తుమ్మల రామకృష్ణ జన్మదినం సందర్భంగా మండలంలోని పాఠశాల, ఆస్పతుల్లో స్టడీ మెటీరియల్, పండ్లు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేసిన రామకృష్ణను తహసీల్దార్ సృజన్ కుమార్ శాలువతో సత్కరించారు. అనంతరం రామకృష్ణ గోవిందరావుపేటలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ఎంఈఓ దివాకర్‌తో కలిసి స్టడీ మెటీరియల్, పండ్లు అందజేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు, సాయిబాబా సన్నిధిలో భక్తులకు, అయ్యప్పస్వాములకు పండ్లు పంపిణీ చేశారు.

ఇంటర్మీడియట్ ఈడీని కలిసిన ఏఎన్ఎస్ నేతలు



వెంకటాపురం(కె): రాష్ట్ర ఇంటర్మీడియట్ బోర్డు ఎడ్యుకేషన్ డైరెక్టర్ (ఈడీ) కృష్ణ ఆదిత్యను గురువారం ఆదివాసీ నవనిర్మాణ సేన నాయకులు హైదరాబాద్ కార్యాలయంలో కలిసి కళాశాల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు కాలేజీలో న అధ్యాపకులను నియమించాలని, స్వచ్ఛందంగా పని చేస్తున్న వారిని గెస్టు లెక్చరర్లుగా కొనసాగించాలని కోరారు. కలిసిన వారిలో నాయకులు కోర్స నర్సింహమూర్తి, పులిస ప్రేమ్ కుమార్, కోటేష్, ప్రసాద్ తదితరులు ఉన్నారు.

గణిత టాలెంట్ టెస్ట్‌లో విద్యార్థుల ప్రతిభ


గోవిందరావుపేట : టాలెంట్ టెస్ట్‌లో పాల్గొన్న విద్యార్థులు, ఉపాధ్యాయులు


వెంకటాపురం(ఎం): గణిత ప్రశ్నపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఉపాధ్యాయులు

గోవిందరావుపేట: స్థానిక విద్యా వనరుల కేంద్రంలో తెలంగాణ గణిత ఫోరం (టీఎంఎఫ్) ఆధ్వర్యంలో వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్ గురువారం టీఎంఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు చంద్రారెడ్డి, రాయప్ప అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంఈఓ గొంది దివాకర్ హాజరయ్యాడు. ఈ పోటీల్లో జెడ్పీ విభాగంలో డి.కారుణ్య, ప్రభుత్వ స్కూల్ విభాగంలో చరణ్ తేజ్, కేజీబీవీ విభాగంలో దీప్రా, టీఎస్ఎంఎస్ విభాగంలో వి.అక్షయ, ఏహెచ్ఎస్ నుంచి ఎం.ఉదయ్ కుమార్‌లు జిల్లా మ్యాథ్స్ టాలెంట్ టెస్ట్‌కి ఎంపికయ్యారు.

వెంకటాపురం(కె): స్థానిక జిల్లా పరిషత్ పాఠశాలలో గురువారం గణిత టాలెంట్ టెస్ట్‌లో ఆలుబాక, వెంకటాపురం పాఠశాల విద్యార్థులు, చిరుతపల్లి బాలికలు, లక్ష్మీనగరం బాలురు, కేజీబీవీ పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు. లక్ష్మిప్రసన్న, రోహిత్ ప్రథమ స్థానం, లక్ష్మీ వసుధ, వర్షిని ద్వితీయ స్థానం కైవసం చేసుకున్నారు. ఈ నెల 7న జిల్లా స్థాయి టాలెంట్ టెస్టులో వీరు పాల్గొననున్నట్లు ఎంఈఓ సత్యనారాయణ తెలిపారు.

విజ్ఞాన వికాసానికి గణితం దోహదం

వెంకటాపురం(ఎం): విద్యార్థుల విజ్ఞాన వికాసానికి గణితం దోహదపడుతుందని తెలంగాణ గణిత ఫోరం జిల్లా అధ్యక్షుడు ఏళ్ల మధుసూదన్ పేర్కొన్నారు. గురువారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్షలు నిర్వహించారు. సబ్జెక్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థులను జిల్లా స్థాయికి ఎంపిక చేసినట్లు ఆయన వెల్లడించారు. జిల్లా స్థాయికి ఫణి కిషోర్, అఖిల్, కావ్యలు ఎంపికయ్యారని తెలిపారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు రాధిక, జిల్లా కార్యవర్గసభ్యులు పాల్గొన్నారు.

మంగపేట: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు మండల స్థాయి గణిత ప్రతిభా పరీక్షలను టీఎంఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రశ్నాపత్రాలను ఎంఈఓ పొదెం మేనక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి టాలెంట్ టెస్టులు నిర్వహించడం వలన విద్యార్థులలో ప్రతిభను వెలికి తీయవచ్చన్నారు. మండల స్థాయి పోటీల్లో ఇంగ్లిష్ మీడియంలో ప్రథమ, ద్వితీయ స్థానాలను నందిని, విద్యాశ్రీ, తెలుగు మీడియంలో ప్రథమ స్థానంలో రాజుపేట జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థిని గాయత్రి, ద్వితీయ స్థానంలో నర్సింహసాగర్‌కు చెందిన జెస్సికా విద్యార్థిని సాధించారు. విజేతలకు ఎంఈఓ బహుమతులను అందచేశారు.

పోషకాహారంతోనే వ్యాధులు దూరం



కన్నాయిగూడెం: సరైన ఆహారం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించి సీజనల్ వ్యాధులను దూరం చేసుకోవాలని డాక్టర్ గిరి అన్నారు. గురువారం మండలంలోని సర్వాయి గ్రామ పంచాయతీ పరిధిలోని మల్కపల్లి గొత్తికోయ గ్రామంలో డాక్టర్ గిరి, ఆస్పిరేషనల్ బ్లాక్ మండల కోర్డినేటర్ రవీశ్‌తో కలిసి వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. గ్రామంలోని వివిధ వ్యాధులతో బాధపడుతున్న వారికి ఓపీ చూసి అవసరం ఉన్నవారికి పరీక్షలు చేసి మందులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ పోషకాహార పదార్థాలను తీసుకొని సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందాలని సూచించారు. గర్భిణీలు సరైన పరీక్షలు, నెలవారి నమోదు, పోషకాహార పదార్థాలను తీసుకోవాలన్నారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు ఏర్పడితే వెంటనే స్థానిక పీహెచ్‌సీని సంప్రదించాలని సూచించారు.

సెల్‌ఫోన్ అప్పగింత

టేకుమట్ల : మండలంలోని రాఘవాపూర్‌కు చెందిన బాషవేని శ్రీనివాస్ గత ఫిబ్రవరిలో తన సెల్‌ఫోన్ పోగొట్టుకుని పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. సీఈఐఆర్ పోర్టల్ ద్వారా పోగొట్టుకున్న ఫోన్‌ను గురువారం గుర్తించి బాధితుడికి ఎస్సై గోగికారి ప్రసాద్ అందించారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ ఎవరైనా సెల్‌ఫోన్ పోగొట్టుకుంటే వెంటనే పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు.

డ్రాయింగ్ పోటీల్లో విద్యార్థుల ప్రతిభ


విద్యార్థులకు మెడల్స్ అందించి అభినందించిన ప్రిన్సిపాల్ ఈరులాల్

ములుగు రూరల్: రంగోత్సవ్ ఉత్సవం ముంబయి వారు నిర్వహించిన డ్రాయింగ్ పోటీల్లో ఆశ్రమ పాఠశాల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచినట్లు ప్రిన్సిపాల్ ఈరులాల్ తెలిపారు. స్వచ్ఛంద సంస్థ గత ఆగస్టులో విద్యార్థులకు కొరియర్ ద్వారా డ్రాయింగ్ కాయిలను పంపిణీ చేశారని పాఠశాలలో పోటీలు నిర్వహించి తిరిగి సంస్థకు అందజేయగా ఫలితాలు పంపించారని అన్నారు. అందులో పాఠశాలకు చెందిన మహేష్, సంజయ్‌కుమార్, సన్ని, అభినయ్, రుత్విక్ గోల్డ్‌మెడల్స్, రిసి, సాత్విక్, జశ్వంత్, సిద్ధు, ప్రణయ్ సిల్వర్ మెడల్స్, సిద్ధార్థ, చందు, వర్షిత్, రాజేష్, సాయితేజ్ బ్రౌన్ మెడల్స్ సాధించారని అన్నారు. సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు మెడల్స్, ప్రశంస పత్రాలు అందించగా పాఠశాల విద్యార్థులకు అందజేసి అభినందించారు. సంపత్, శ్రవన్‌కుమార్, రవిందర్, సాంబయ్య, గోపిసింగ్, రాందాస్, రాజు, నారాయణ, కసన్‌సింగ్, వెంకటేశ్వర్లు, పరంసింగ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ


వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

వెంకటాపురం(కె): మండల పరిధిలోని రామాంజపురం గ్రామ సమీపంలో గురువారం వెంకటాపురం సీఐ బండారి కుమార్, ఎస్సై కొప్పుల తిరుపతిరావు ఆధ్వర్యంలో వాహనతనిఖీలు చేపట్టారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చర్ల మండలం నుంచి వాజేడు, ఏటూరునాగారం మండలాల నుంచి వచ్చి వెళ్లే వాహనాలను క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. అనుమానిత వ్యక్తులు ఎవరైన తారస పడితే వారి నుంచి పూర్తి స్థాయి సమాచారాన్ని సేకరించి పంపిస్తున్నారు. మావోయిస్టుల వారోత్సవాల నేపథ్యంలో అప్రమత్తమైన పోలీసులు వెంకటాపురం సర్కిల్ పరిధిలోని వాజేడు, పేరూరు పోలీస్‌స్టేషన్లను అప్రమత్తం చేసి తనిఖీలను ముమ్మరం చేశారు.

క్రైం కార్నర్

ఉరేసుకుని యువకుడి ఆత్మహత్య


శ్రీకాంత్ (ఫైల్)

ఎస్ఎస్‌తాడ్వాయి : ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని మేడారంలో గురువారం చోటు చేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం.. మేడారం గ్రామానికి చెందిన పులి మాదరి శ్రీకాంత్(25) ఫోన్‌లో మాట్లాడిన తర్వాత ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. అమ్మాయి అతని ప్రేమను అంగీకరించకపోవడంతోనే మనస్తాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు. మృతుడి తండ్రి సమ్మయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. శ్రీకాంత్ మృతితో మేడారంలో విషాద ఛాయలు అలుముకున్నాయి.

డివైడర్‌ను ఢీ కొట్టిన కారు



ములుగు రూరల్: మండలంలోని జంగాలపల్లి వద్ద డివైడర్‌ను ఢీ కొట్టి కారుబోల్తా పడిన సంఘటన గురువారం సాయంత్రం చోటు చేసుకుంది. ఇంచర్లకు చెందిన సంపంగి రాజమొగిలి తన కారులో జవహర్‌నగర్ పెట్రోల్‌బంక్‌కు వెళ్లి కారులో పెట్రోలు పోసుకొని తిరిగి వస్తుండగా కారు అదపుతప్పి జాతీయ రహదారిపై డివైడర్‌ను ఢీ కొట్టి బోల్తాపడింది. ప్రమాదంలో రాజమొగిలికి స్వల్ప గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాజమొగిలిని ములుగు ఏరియా ఆస్పత్రికి తరలించారు.

అదుపు తప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన లారీ



వెంకటాపురం(కె): మండలంలోని రామచంద్రాపురం గ్రామ సమీపంలో లారీ అదుపుతప్పి రోడ్డు పక్కకు దూసుకెళ్లిన సంఘటన గురువారం చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. రామచంద్రాపురం గ్రామ సమీపంలో మద్యం మత్తులో లారీడ్రైవర్ లారీని వేగంగా నడిపాడని తెలిపారు. గ్రామ శివారురులోని మలుపు వద్ద వేగాన్ని లారీని అదుపు చేయలేక రోడ్డు పక్కకు దూసుకెళ్లిందని తెలిపారు. క్లీనర్‌కు స్వల్ప గాయాలయ్యయని తెలిపారు.

భూసారాన్ని పెంచే ఎరువులు వాడాలి

- రసాయనిక ఎరువులు తగ్గించాలి
- ఏటూరుగారం ఏడీఏ అవినాష్ వర్మ


కన్నాయిగూడెం : రైతులతో ర్యాలీ నిర్వహిస్తున్న అధికారులు

కన్నాయిగూడెం: మండలంలో వ్యవసాయంపై ఆధారపడి వ్యవసాయం చేస్తున్న రైతులు రసాయనిక ఎరువులు తగ్గించి భూసారాన్ని పెంచే ఎరువులను వాడాలని ఏటూరునాగారం ఏడీఏ అవినాష్ వర్మ అన్నారు. గురువారం మండలంలోని ముప్పనపల్లిలో వ్యవసాయ విస్తరణాధికారి కల్యాణి ప్రపంచ మృత్తిక (నేల) భూసార దినోత్సవాన్ని పురస్కరించుకొని రైతులకు భూసారం పెంచే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవినాష్ వర్మ హాజరై రైతులకు భూసారం పెంపకంపై అవగాహన కల్పించారు. రైతులు పండించే పంటల్లో రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి భూసారం పెంచే సేంద్రియ, పచ్చిరొట్ట, వంటి ఎరువులను అధికంగా వాడాలని సూచించారు. రసాయనిక ఎరువులు వాడడంతో భూమి సారవంతం కోల్పోవడం తప్ప రైతులకు వచ్చే లాభం లేదన్నారు. అనంతరం మండలంలోని ముప్పనపల్లి, గూర్రేవుల వివిధ గ్రామాల్లోని ఎరువుల షాపులను తనిఖీ చేశారు. ఎరువులు, పురుగు మందులు వాటి కంపెనీలు , ప్రభుత్వ ఆమోదిత మందులపై ఆరా తీశారు. బయోమందులు, నకిలీ మందుల అమ్మకాలు జరిగినట్లు తెలిసే షాపు నిర్వాహకులపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. క్రయ విక్రయాల బుక్‌లను, స్టాక్ రిజిస్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలని వాటిని తనిఖీ చేశారు

మట్టి పరీక్షలు చేయించుకోవాలి


వెంకటాపురం(ఎం) : మట్టి నమూనా సేకరిస్తున్న ఏఓ శైలజ

వెంకటాపురం(ఎం): ప్రతి రెండేళ్లకోసారి రైతులు మట్టి పరీక్షలు చేయించుకోవాలని వ్యవసాయ అధికారిణి శైలజ అన్నారు. గురువారం మండలంలోని నర్సాపూర్‌లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ మృతిక (నేల) దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. శైలజ మాట్లాడుతూ మట్టి పరీక్షలు నిర్వహించుకోవడం ద్వారా ఎరువులు ఎంత మేరకు వాడాలో తెలుసుకోవచ్చన్నారు. ఈ సందర్భంగా మట్టి నమూనాలు సేకరించారు. ఏఈఓలు శ్రీనివాస్, రమణ, రాజశేఖర్, పాల్గొన్నారు.


వాజేడు: మాట్లాడుతున్న ఏఓ మహేష్

భూమిని కాపాడుకుందాం

వాజేడు: భూమి ఎల్లప్పుడు సారవంతంగా ఉండేలా మనమే కాపాడుకోవాలని ఏఓ ముంజ మహేశ్ అన్నారు. మండల పరిధిలోని ధర్మవరంలో రైతులతో సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. భవిష్యత్ తరాలకు సుస్థిరమైన సారవంతమైన నేలను అందించాలని కోరారు. ఎంట మార్పిడి, జీలుగు, పిల్లి పెసర, జనుము వంటి పచ్చి రొట్ట పంటలను సాగిచేసి దున్నితే సారవంతం అవుతుందన్నారు. సమావేశంలో ఏఈఓ హరీష్ పాల్గొన్నారు.

బాలల హక్కులపై అవగాహన సదస్సు


మాట్లాడుతున్న హెచ్‌ఎం చంద్రారెడ్డి

గోవిందరావుపేట : మహిళలు, పిల్లలు, దివ్యాంగులు, వయోవృద్ధుల శాఖ ములుగు ఆధ్వర్యంలో బాలల హక్కులపై అవగాహన సదస్సును మండలంలోని చల్వాయి జెడ్పీహెచ్ఎస్ హెచ్ఎం చంద్రారెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో బాలలపై జరిగే లైంగిక నేరాల నుంచి రక్షణ చట్టం -2012, బాల్య వివాహాల నిరోధక చట్టం-2006 చట్టాలపై జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుంచి సోషల్ వర్కర్ జ్యోతి విద్యార్థులకు వివరంగా వివరించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం చంద్రారెడ్డి మాట్లాడుతూ బాలలు విద్యార్థి దశలో మంచి అలవాట్లు, మంచి గుణాలు అలవర్చుకోవాలని, ఉన్నత లక్ష్యాలను ఏర్పర్చుకొని వాటిని సాధించాలని అన్నారు. సోషల్ వర్కర్ జ్యోతి మాట్లాడుతూ ఫోక్సో చట్టం 2012, బాల్య వివాహాల నిరోధక చట్టం 2006 చట్టాల పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని వివరించారు. చైల్డ్ హెల్ప్ లైన్ నాగమణి మాట్లాడుతూ ఎలాంటి సమస్యలు ఉన్న వెంటనే చైల్డ్ లైన్ టోల్ ఫ్రీ నంబర్ 1098కి కాల్ చేయాలని అన్నారు. సఖి కేంద్రం నుంచి సాధన మాట్లాడుతూ సఖి కేంద్రంలో ఐదు రకాల సేవలు ఉంటాయని ఆ సేవల గురించి విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి బియ్యం అందజేత


బాధిత కుటుంబానికి బియ్యం అందజేస్తున్న యూత్ కమిటీ సభ్యులు

ఏటూరునాగారం : మండల కేంద్రంలోని మంతెన కాంతయ్య కుటుంబానికి శ్రీదేవి శరన్నవ రాత్రి స్టార్ యూత్ ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో 50 కిలోల బియ్యాన్ని గురువారం అందజేశారు. గత ఏడాది వేములవాడకు వెళ్తుండగా జరిగిన రోడ్డు ప్రమాదంలో కాంతయ్యతో సహా భార్య కుమార్తె మృతి చెందారు. బంధువులు నిర్వహించే సంవత్సరీక కార్యక్రమానికి సాయం చేయడంలో భాగంగా గురువారం కమిటీ తరపున బియ్యాన్ని అందజేశారు. కార్యక్రమంలో వెలకుర్తి లక్ష్మణాచారి, చెల్పూరి రాంనాథం, ముక్కెర భిక్షపతి, ఎల్లయ్య, పుష్ప, శ్రీనివాస్, శిరీష, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.